క్లుప్తంగా

మాదిగల ఆత్మీయ సమ్మేళన సభ వాయిదా

సిరిసిల్ల అర్బన్‌: జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించనున్న మాదిగ ఆత్మీయ సమ్మేళన సభ వాయిదా వేస్తున్నట్లు అంబేద్కర్‌ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్‌ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనివార్య కారణాలతో సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. నాయకులు అంకని భాను, కొట్టెపల్లి సుధాకర్‌, ప్రభాకర్‌, బొడ్డు నారాయణ, దేవయ్య, వంతడుపుల రాము, గడ్డం కిరణ్‌, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు టూర్‌ ప్యాకేజీ

సిరిసిల్లటౌన్‌: జిల్లాకేంద్రం నుంచి యాదగిరిగుట్ట–స్వర్ణగిరి – మానసాదేవి–వర్గల్‌– కొమురవెల్లి టెంపుల్స్‌ దర్శనానికి స్పెషల్‌ డీలక్స్‌ బస్సులో ప్రత్యేక టూర్‌ ప్యాకేజీని సిరిసిల్ల డీఎం ప్రకాశ్‌రావు ప్రకటించారు. గురువారం ఉదయం 5 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్‌ నుంచి బస్సు బయలుదేరి ఆలయాల దర్శనానంతరం తిరిగి అదేరోజు రాత్రి సిరిసిల్లకు చేరుతుందన్నారు. పెద్దలకు రూ.750 పిల్లలకు రూ.450 చార్జీగా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9063403971, 9959225929, 7382850611, 6304171291, 9494637598 నంబర్లలో సంప్రదించాలన్నారు.

‘ఇందిరమ్మ’కు మెటీరియల్‌ అందించండి

సిరిసిల్లటౌన్‌: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మొరం మెటీరియల్‌ అందడం లేదని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు పేర్కొన్నారు. సిరిసిల్లలోని కార్మిక భవనంలో మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. ఇసుక, మొరం లేక పనులు ఆగిపోతున్నాయని అధికారులు మాత్రం త్వరగా పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. కలెక్టర్‌ స్పందించి ఇంటి నిర్మాణ మెటీరియల్‌ ప్రభుత్వ నిబంధనల మేరకు అందుబాటు ధరలతో అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు అజ్జ వేణు, కోరెపు క్రాంతి, రవి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



మాట్లాడుతున్న ప్రవీణ్‌ జే టోని

తంగళ్లపల్లి: పదేళ్ల ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన కాంగ్రెస్‌ పార్టీ పోరాడిందని, అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్‌ లక్ష్యమని పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌ జే టోని అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో నిర్వహించన సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్‌ కనుసన్నల్లో కుట్ర రాయకీయాలు జరగుతున్నాయని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కాంగ్రెస్‌ పార్టీపై చేసిన ఆరోపణలను ఖండించారు. కొందరు యూట్యూబ్‌ చానల్‌ ద్వారా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ నేరెళ్ల నర్సింగం గౌడ్‌, నాయకులు లింగాల భూపతి, కట్కం రాజు, శ్రీకాంత్‌ గౌడ్‌, బైరినేని రాము, పొన్నాల పరశురాం, మునిగెల రాజు, మల్లేశం, హరీశ్‌, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ కిట్లు పంపిణీ

ఇల్లంతకుంట: మండలంలోని ఓబులాపురం, గూడెపుపల్లి, గాలిపెల్లి, గ్రామాల్లో మంగళవారం బాలింతలకు కేసీఆర్‌ కిట్లను బీఆర్‌ఎస్‌ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్‌ సిద్దం వేణు మాట్లాడుతూ.. గిఫ్ట్‌ ఏ స్మైల్‌ కార్యక్రమంలో భాగంగా 5వేల కేసీఆర్‌ కిట్లు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, ఆరె కొమురయ్య, మల్లయ్య, పాశం రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా సెస్‌



చెక్కు అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: విద్యుత్‌ ప్రమాదాల్లో మృతిచెందితే బాధిత కుటుంబాలకు సెస్‌ సంస్థ ఆర్థిక సాయం అందిస్తూ అండగా ఉంటుందని సెస్‌ డైరెక్టర్‌ వరుస కృష్ణహరి అన్నారు. మండలకేంద్రానికి చెందిన ఎడ్ల నర్సయ్య అనే రైతు విద్యుత్‌ షాక్‌తో మృతిచెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి మంజూరైన రూ. 5లక్షల చెక్కును మంగళవారం అందజేశారు. ఇక్కడ మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్‌ అందే సుభాష్‌, బీఆర్‌ఎస్‌ పార్టీ పట్టణ అధ్యక్షుడు సందీప్‌, నాయకులు బందారపు బాల్‌రెడ్డి, మురళిమోహన్‌గౌడ్‌, రాజం, వెంకట్రెడ్డి, సీత్యానాయక్‌, దేవరాజు, పర్శరాంరెడ్డి, అంజిరెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్జీపూర్‌కు బస్సు ప్రారంభం

ఇల్లంతకుంట: సిరిసిల్ల నుంచి మండలంలోని వెల్జీపూర్‌ మీదుగా బస్సు మంగళవారం ప్రారంభమైంది. గ్రామ చావడి వద్దకు బస్సు రాగా కాంగ్రెస్‌ నాయకుడు గొల్ల కోమటి శంకర్‌యాదవ్‌ ప్రారంభించారు. కార్యక్రమంలో గుండ వెంకటేశం, స్వామిరెడ్డి, పరుశురాం, శ్రీనివాస్‌, మొగిల్ల బాబు, రవి, యాదగిరి, మహేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



ఇల్లంతకుంట: గంగాధర క్షేత్ర ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



గంభీరావుపేట: నాగదేవతకు పూజలు చేస్తున్న మహిళలు



సిరిసిల్ల అర్బన్‌: పుట్ట వద్ద మహిళల ప్రత్యేక పూజలు

నాగుల పంచమి వేడుకలు

సిరిసిల్ల అర్బన్‌/వేములవాడ/వేములవాడ రూరల్‌/ముస్తాబాద్‌/ గంభీరావుపేట/ తంగళ్లపల్లి/ఇల్లంతకుంట/ఎల్లారెడ్డిపేట/బోయినపల్లి/కోనరావుపేట/రుద్రంగి: జిల్లావ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కొబ్బరికాయలు కొట్టి చల్లంగా చూడమ్మ అంటూ వేడుకున్నారు.



భీమేశ్వరాలయంలోని పుట్టలో పాలు పోస్తున్న మహిళలు



వేములవాడరూరల్‌: పూజలు చేస్తున్న మహిళలు



కోనరావుపేట : నిజామాబాద్‌ గ్రామంలో..



రుద్రంగిలో పుట్టలో పాలు పోసి, ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు



ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలో..



ముస్తాబాద్‌: ఎల్లమ్మ ఆలయం వద్ద



తంగళ్లపల్లి: నాగుల ఎల్లమ్మ ఆలయం వద్ద

హామీలన్నీ అమలు చేస్తున్నాం

సిరిసిల్ల అర్బన్‌: కాంగ్రెస్‌ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు బీఆర్‌ఎస్‌ నాయకులు ఆలోచించి మాట్లాడాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్‌ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ వాళ్లకు కాంట్రాక్ట్‌లు ఇవ్వకుండా కమీషన్ల కోసం ఆంధ్ర కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పిన ప్రభుత్వం మీది కాదా అని ప్రశ్నించారు. దశల వారీగా హామీలు అమలు చేస్తున్నారన్నారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చిన 18 నెలలకే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు, 50 వేలకు పైగా యువతకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్‌ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. సమావేశంలో ఎస్సీసెల్‌ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు గోనె ఎల్లప్ప, కత్తెర దేవదాస్‌, కల్లూరి చందన, నల్ల శ్రావణ్‌, నేరెల్ల శ్రీకాంత్‌ గౌడ్‌, కుడిక్యాల రవి, వేముల రవి, గౌతమ్‌, భీమవరం శ్రీనివాస్‌, చెన్నమనేని కమలాకర్‌రావు, వంతడుపుల రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నానో యూరియాపై అవగాహన

కోనరావుపేట: నానో యూరియాపై మంగళవారం మర్తనపేటలో మండల వ్యవసాయాధికారి సందీప్‌ అవగాహన కల్పించారు. నానో యూరియాను ఎలా వాడాలో రైతులకు వివరించారు. వారితో పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా 500 మిల్లీలీటర్ల బాటిల్‌ సంప్రదాయ యూరియా 45 కిలోలకు సమానంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇఫ్కో ఫీల్డ్‌ అసిస్టెంట్‌ రాజు, రైతులు పాల్గొన్నారు.



టీపీసీసీ చీఫ్‌ను కలిసిన నాయకులు



గంభీరావుపేట: టీపీసీసీ చీఫ్‌ మహేశ్‌కుమార్‌ గౌడ్‌ను కాంగ్రెస్‌ మండల నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌, మంత్రి పొన్నం ప్రభాకర్‌, రాష్ట్ర వక్ఫ్‌ బోర్డ్‌ చైర్మన్‌ అజ్మతుల్లా హుస్సేన్‌ను నాయకులు కలిసి మండలంలో పార్టీ స్థితిగతుల గురించి వివరించారు. కలిసిన వారిలో నాయకులు యెల్లె బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల తిరుపతిగౌడ్‌, మోహన్‌, లక్ష్మీనారాయణగౌడ్‌ తదితరులున్నారు.

కేటీఆర్‌ పరామర్శ



తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మాజీ ఎంపీపీ పడిగెల మానస రాజు కుటుంబ సభ్యులను మంగళవారం రాత్రి బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ పరామర్శించారు. రాజు సోదరుడు బీఆర్‌ఎస్‌ కార్యకర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పరామర్శించారు. కేటీఆర్‌ వెంట బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు గజభీంకార్‌ రాజన్న, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, వెంకటరమణా రెడ్డి తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి



ఎల్లారెడ్డిపేట: విద్యార్థులు అవకాశాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ది రాజేష్‌ ఫౌండేషన్‌ వ్యవస్థాపకుడు కుమ్మరి రాజేశ్‌, ప్రధానోపాధ్యాయులు ఎ. చంద్రశేఖర్‌ అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో వందమంది విద్యార్థులకు ది రాజేష్‌ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో మంగళవారం షూస్‌ అందజేశారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో ఇప్పటికే 8 ట్యూషన్‌ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

● ఆలయ నిర్మాణానికి విరాళం

కోనరావుపేట: కొలనూర్‌లో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి మాజీ ఎంపీపీ ఎదురుగట్ల లక్ష్మి, చంద్రయ్యగౌడ్‌ దంపతులు రూ. 10,116 అందజేశారు. గ్రామంలో శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. ఇందుకు మాజీ ఎంపీపీ తనవంతు సహకారాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు.వీరవేణి తిరుపతియాదవ్‌, తాళ్లపెల్లి సతీశ్‌, గణేశ్‌, తదితరులు పాల్గొన్నారు.

● బీజేపీ నాయకుల ధర్నా

ముస్తాబాద్‌: ముస్తాబాద్‌ మేజర్‌ పంచాయతీలో పారిశుధ్య చేపట్టడం లేదని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు మంగళవారం ఆందోళన చేపట్టారు. మేజర్‌ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్‌ మాట్లాడుతూ మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దోమలు విజృంభించి జ్వరాల బారిన పడుతున్నారన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఈవో రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మల్లారపు సంతోష్‌రెడ్డి, మహేందర్‌, శంకర్‌, చిట్నేని శ్రీనివాస్‌రావు, పద్మ, దీటి సత్తయ్య, కాసోడి రమేశ్‌, వరి వెంకటేశ్‌, సత్యం, శ్రీనివాస్‌, అనిల్‌, మద్దికుంట రమేశ్‌, రాజు తదితరులు పాల్గొన్నారు.

● జాగృతిలో చేరిక

వేములవాడఅర్బన్‌: వేములవాడ మండలం చంద్రగిరికి చెందిన పూసల వినయ్‌ కుమార్‌, మంద అనిల్‌కుమార్‌, గర్రెపెల్లి సాయి ఆధ్వర్యంలో యువకులు హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. చెర్ల రాజు, చెర్ల అజయ్‌, బూర శ్రీకాంత్‌, బబ్లూ, అరవింద్‌, అంకిత్‌, జలేందర్‌, ప్రణయ్‌, వంశీ తదితరులు ఉన్నారు.

● రేపు ఇసుక డంపు వేలం

ఇల్లంతకుంట: మండలంలోని తహసీల్దార్‌ కార్యాలయంలో ఆవరణలో డంపు చేసిన నాలుగు ట్రాక్టర్ల ఇసుకకు గురువారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్‌ ఎంఏ ఫరూక్‌ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.వెయ్యి ధరావతుగా చెల్లించి పాల్గొనాలని కోరారు

రేపు స్పాట్‌ అడ్మిషన్లు

వేములవాడఅర్బన్‌: పట్టణంలోని తెలంగాణ ఎస్సీ బాలికల రెసిడెన్షియల్‌ కళాశాలలో ఇంటర్‌ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీలో మిగిలిన సీట్లకు ఈనెల 31న స్పాట్‌ అడ్మిషన్‌ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ జ్యోతి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రిజిస్ట్రేషన్‌ చేసుకోవాలన్నారు. సంబంధిత ఒరిజినల్‌ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

గంభీరావుపేట: నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ, బైపీసీ ప్రథమ సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీకి ఈ నెల 31న స్పాట్‌ అడ్మిషన్స్‌ కోసం కౌన్సెలింగ్‌ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్‌ సృజన తెలిపారు.

ముస్తాబాద్‌: ముస్తాబాద్‌ సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలుర ఇంటర్‌ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 31న స్పాట్‌ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్‌ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 15 సీట్లు, బైపీసీలో 33 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని టీజీఎస్‌డబ్ల్యూ రెసిడెన్షియల్‌ బాలికల కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్‌ మొదటి సంవత్సరంలో బైపీసీ, ఎంపీసీలో మిగిలిన సీట్లకు ఈనెల 31న స్పాట్‌ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ సీహెచ్‌ సంధ్యారాణి తెలిపారు.

సైబర్‌ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి : సైబర్‌ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జిల్లెల రమేశ్‌ అన్నారు. మర్రిగడ్డలో కమ్యూనిటీ కాంటాక్ట్‌ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ సైబర్‌ నేరగాళ్ల వలలో పడి ఎవరైనా మోసపోతే 1931, 100కు ఫిర్యాదు చేయాలని కోరారు. నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. హెడ్‌ కానిస్టేబల్‌ రంగస్వామి, సిబ్బంది ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 20 మందికి జరిమానా

ఎల్లారెడ్డిపేట: మద్యంతాగి వాహనాలు నడిపిన 20 మందిని మంగళవారం పోలీసులు కోర్టులో హాజరుపర్చగా, సిరిసిల్ల కోర్టు ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి జయశ్రీ జరిమానాలు విధించారు. ఎస్సై రాహుల్‌ రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మద్యంతాగి వాహనాలు నడిపిన 16మంది ద్విచక్రవాహనదారులతో పాటు 01 ఆటో, 03 కార్లు నడిపిన వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

తంగళ్లపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో అధికారుల పేరుతో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్‌ జయంత్‌కుమార్‌ అన్నారు. ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్‌ యజమానులకు తహసీల్దార్‌ కార్యాలయం నుంచి ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతులు ఇప్పిస్తామన్నారు. కేసులు ఉండి బ్లాక్‌ లిస్టులో ఉన్న ట్రాక్టర్లను బ్లాక్‌లో నుంచి తొలగిస్తామని డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎవరైనా రెవెన్యూ అధికారుల పేరుచెప్పి డబ్బుల వసూళ్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి



ఇల్లంతకుంట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని కరీంనగర్‌ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. పార్టీ అభ్యర్థులను గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్‌, నాయకులు దేశెట్టి శ్రీనివాస్‌, అమ్ముల అశోక్‌, మేకల మల్లేశం, చిమ్మన గొట్టు శ్రీనివాస్‌, మామిడి హరీష్‌, నాగసముద్రాల సంతోష్‌, స్వామి, శ్రావణ్‌కుమార్‌, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

● ప్రభుత్వ విప్‌, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌

వేములవాడఅర్బన్‌: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షించాలని ప్రభుత్వ విప్‌, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ అన్నారు. మున్సిపల్‌ పరిధి తిప్పాపూర్‌లోని రాజన్న గోశాలలో వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్‌ సందీప్‌ కుమార్‌ ఝాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విప్‌ మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఖాళీ స్థలాల్లో పూలు, పండ్ల మొక్కలు నాటాలన్నారు. తిప్పాపూర్‌లోని రాజన్న గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. వేములవాడ ఆలయానికి సంబంధించి అధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభంకానున్నాయని, ఇందుకు స్థలాన్ని గుర్తించామన్నారు.



రాజన్న గోశాలలో మొక్కలు నాటుతున్న విప్‌ ఆది శ్రీనివాస్‌, కలెక్టర్‌ సందీప్‌ కుమార్‌ ఝా

ఐఎస్‌వో సర్టిఫికేషన్‌ కోసం కృషి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్‌ గోశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్‌ వచ్చేలా కృషి చేస్తున్నట్లు కలెక్టర్‌ సందీప్‌ కుమార్‌ ఝా అన్నారు. తిప్పాపూర్‌ గోశాల ఆవరణలో పనులు కొనసాగుతున్నాయని, వాటిని పరిశీలించినట్లు తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామన్నారు. గోశాలలో ఒక్కో సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. తిప్పాపూర్‌ గోశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్‌ కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజన్న ఆలయ ఇన్‌చార్జి ఈవో రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య అవగాహన కల్పించాలి

సిరిసిల్లటౌన్‌/సిరిసిల్లకల్చరల్‌/ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వ దవాఖానాకు వచ్చే రోగులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాలని కలెక్టర్‌ సందీప్‌కుమార్‌ ఝా ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్‌ అర్బన్‌ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్‌ మంగళవారం తనిఖీ చేసి మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన ప్రజలతో కలెక్టర్‌ మాట్లాడారు. వైద్యసేవలు ఎలాఅందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణలో ఊడిపోయిన సీసీ కెమెరాను సరిచేయాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గడ్డిని తొలగించి శుభ్రం చేయించాలని సూచించారు. దవాఖానాకు వచ్చే వారికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.

దుకాణాల్లో నిల్వ సరిగా ఉండాలి

ఫర్టిలైజర్స్‌ దుకాణాల్లో ఎరువుల నిల్వలు సరిగా ఉండాలని కలెక్టర్‌ సందీప్‌కుమార్‌ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్‌ గోదాం, గొల్లపల్లిలో శ్రీసాయినాథ్‌, బొప్పాపూర్‌ రోడ్‌లోని శ్రీమహేశ్వర ఆగ్రో ఏజెన్సీ దుకాణాల్లో తనిఖీ చేశారు. స్టాక్‌లో తేడా ఉండొద్దని స్పష్టం చేశారు. ఈపాస్‌ యంత్రంలోని స్టాక్‌, గోదాంలో ఉన్నటువంటి స్టాక్‌ను లెక్కించి, సరిచూశారు. స్వల్ప తేడాను గమనించి ఇకముందు ఇలా ఉండొద్దన్నారు. జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్‌బేగం తదితరులు ఉన్నారు.

రైతులకు ఉత్తమ సేవలందించాలి

డిప్లొమా కోర్సు పూర్తి చేసిన ఇన్‌పుట్‌ డీలర్లు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్‌ సందీప్‌కుమార్‌ ఝా సూచించారు. కోర్సు పూర్తి చేసుకున్న 40 మంది అభ్యర్థులకు మంగళవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

సిరిసిల్లటౌన్‌: స్వశక్తి మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని మున్సిపల్‌ కమిషనర్‌ ఎంఏ ఖదీర్‌పాషా ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్‌ ఆఫీస్‌లో వంద రోజుల కార్యాచరణలో భాగంగా మెప్మా విభాగం ఆధ్వర్యంలో స్వశక్తి మహిళల ఉత్పత్తుల ప్రదర్శన జరిగింది. స్వయం సహాయక సంఘాల ద్వారా ఉత్పత్తి చేసిన వివిధ రకాల వస్తువుల స్టాల్స్‌ను పరిశీలించి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు చేసిన ఉత్పత్తులను ప్రజలకు చేరవేసేందుకు అన్ని విధాలా సహకరిస్తామన్నారు. మెప్మా టీఎంసీ మహాలక్ష్మి, శ్రీమతి, సుగంధ, డీఎంసీ రాజేశం, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



మెప్మా స్టాల్స్‌ పరిశీలిస్తున్న కమిషనర్‌ ఖదీర్‌పాషా

సినారెకు నివాళి

సిరిసిల్లటౌన్‌/వేములవాడఅర్బన్‌/ఎల్లారెడ్డిపేట: జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతిని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి సంఘంలో నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ సినారె తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. జిల్లా రెడ్డి సంఘం కోర్‌ కమిటీ సభ్యులు న్యాలకొండ రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుల్లపల్లి నరసింహారెడ్డి, కోశాధికారి ఎడమల హనుమంతరెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌ కంకనాల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం సత్యనారాయణరెడ్డి, రెడ్డి యూత్‌ అధ్యక్షుడు ఎడ్మల భూపాల్‌రెడ్డి, సీనియర్‌ నాయకులు వెలుముల తిరుపతిరెడ్డి, కుంభాల మల్లారెడ్డి, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, మిట్టపల్లి జవహర్‌రెడ్డి, రాగిపెల్లి కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ పట్టణంలోని నృత్య కళానికేతన్‌ సేవాసంస్థ కార్యాలయం, న్యూఅర్బన్‌ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, నందికమాన్‌ వద్ద అఖిల భారత రెడ్డి సంఘం భవనం ముందు సినారె జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, కళాకారుల రాష్ట్ర కన్వీనర్‌ యెల్ల పోశెట్టి, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ కార్యాలయంలో సినారె చిత్రపటానికి పూలమాలల వేసి నివాళి అర్పించారు. బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, నాయకులు అందే సుభాష్‌, ఎడ్ల సందీప్‌, సీత్యానాయక్‌, బందారపు బాల్‌రెడ్డి, మీసం రాజం, మురళి మోహన్‌గౌడ్‌, పర్శరాంరెడ్డి, అజ్జు, వెంకట్‌రెడ్డి, సత్తయ్య, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల టౌన్‌ : సినారె చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

రైతులకు అవగాహన

చందుర్తి: డిజిటల్‌ మీడియా ఉపయోగంతో రైతులకు అధునాతన సమాచారం లభిస్తోందని కరీంనగర్‌ జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె. మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆశిరెడ్డిపల్లెలో రైతులు సాగు చేసిన వరి, పత్తి పంటలను రైతు విజ్ఞాన కేంద్రం(ఏరువాక శాస్త్రవేత్తలు) మంగళవారం పరిశీలించి, అనంతరం గ్రామంలో వ్యవసాయంలో డిజిటల్‌ అనువర్తనాలపై రైతులకు శిక్షణ, అవగాహన కల్పించారు. వాతావరణ సంబంధిత అంశాలు, చీడ పీడల యాజమాన్యం, మార్కెట్‌ సంబంధిత అంశాల గుర్తించి ఉన్న చోటే మొబైల్‌తో సమాచారం ఏ విధంగా పొందాలో రైతులకు వివరించారు. ప్రొఫెసర్‌ జయశంకర్‌ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి ప్రసారమవుతున్న అగ్రికల్చరల్‌ వీడియోల పేరుతో ఉన్న యూట్యూబ్‌ చానల్‌, చేను కబుర్లు అను రేడియో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌ హరికృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులతో వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, అధిక వర్షాలతో పత్తిలో పారా విల్ట్‌ గమనించినట్లు తెలిపారు. దీని నివారణకు కాపర్‌ క్లోరైడ్‌ను లీటరు నీటికి 3 గ్రాములు కలుపి మొక్క మొదళ్లు తడిచే విధంగా పిచికారీ చేయాలని సూచించారు. రుద్రంగి మార్కెట్‌ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, వ్యవసాయాధికారిణి, శాస్త్రవేత్త రాజేంద్ర ప్రసాద్‌, ఈఈవోలు ప్రవీణ్‌ తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్‌ మీడియా వినియోగంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త మదన్‌ మోహన్‌రెడ్డి